

వేరుశనగ పంటను తన కాడెద్దులతో దున్నేస్తున్న రైతు ఎల్లప్ప

## వరుణ దేవుడు
# కరుణ చూపకపాయే...

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** అక్కడా... ఇక్కడా... ఎక్కడ అప్పు దొరికితే అక్కడ పంట సాగు కోసం రైతన్న అప్పులు చేసి మరీ పంటలను సాగు చేసుకున్నాడు. కాని రైతన్న కష్టానికి ఆ వరుణదేవుడు కరుణ

### వ్యవసాయంలో సాయంగా ఉన్న మూగజీవాలను పస్తులుంచడం మనస్సుండకపాయే

చూపకపాయే. విత్తనం భూమిలో విత్తుకున్నప్పటి నుండి వర్షాలు ముఖం చాటేస్తూనే ఉన్నాయి. కాస్తోకూస్తో వరుణదేవుడి కరుణకు ఎంతో ఆశతో రైతన్న కోటి ఆశలతో, తన కష్టాలు తీరుపోతాయను కున్న సంతోషంలో విత్తనాలను విత్తుకున్నాడు. తీరా వరుణ దేవుడు చుక్కవర్షం కురిపించకపోవడంతో సాగు చేసుకున్న పంట కాస్తా వాడిపోతుంది. తాను కళలు గన్న కలలన్నీ ఎండమావులుగా మారిపోయాయి. చివరకు కొద్దిపాటి ఉన్న పంటను తనకు ఉపయోగం లేకపోయినా, తననే నమ్ముకొని, తన వ్యవసాయంలో సాయంగా ఉన్న మూగజీవాలను పస్తులుంచడం భావ్యం కాదనుకొని మిగతా 2లో

నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
గురువారం | 02 నవంబర్ 2023 పేజీలు 8

# కర్నూలు కరువు జిల్లా



- కర్నూలు జిల్లాలో 24 కరవు మండలాలు
- నంద్యాల జిల్లాలో 6 కరవు మండలాలు
- కరుణించని వరుణుడు
- ఈ ఏడాది పూర్తిగా నష్టపోయిన రైతన్న



**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో**

కర్నూలు జిల్లాను ఈ ఏడాది కరవు రక్కసి కాటేసింది. ఫలితంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. 4లక్షల 11 వేల ఎకరాల్లో వేసిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి, పత్తి, వేరుశనగ, కంది లాంటి అత్యధిక సాగు చేసే పంటలు సాగు చేసిన రైతాంగం నష్టాల్లో కూరుకుపోయింది. ఖరీఫ్‌లో రైతాంగం కోట్లాది రూపాయల పంట నష్టపోయింది. ఈ కష్టపరిస్థితుల్లో రైతన్నలను ఆదుకునేందుకు జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలన్న డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించింది. కర్నూలు జిల్లాలోని కర్నూలు రూరల్, తుగ్గలి మండలాలు మినహా మిగిలిన 24 మండలాలను కరవు మండలాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 24 మండలాల్లో ఆదోని, కృష్ణగిరి మండలాల్లో కరవు పరిస్థితులు మధ్యంతరంగా ఉన్నట్లు, మిగిలిన 22 మండలాల్లో పూర్తి కరవు కోరల్లో చిక్కుకున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. నంద్యాల జిల్లాలో 6 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు.

**కరవు మండలాలివే:** జిల్లాలోని ఆలూరు, ఆస్పరి, సి.బెళగల్, చిప్పగిరి, దేవనకొండ, గోనెగండ్ల, గూడూరు, హలహర్వి, హోళగుంద, కల్లూరు, కోడుమూరు, కోసిగి, కౌతాళం, మిగతా 2లో

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం
# చిరస్మరణీయం

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి:** అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని, తెలుగు జాతి ఔనత్యాన్ని కాపాడిన త్యాగమూర్తి పొట్టిశ్రీరాములు అని జిల్లా కలెక్టర్ జి.సృజన కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్ జి.సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు మాట్లాడేత ప్రజలందరికీ ఒక రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంలో పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. త్యాగధనుల స్ఫూర్తితో అధికారులు ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం జేసీ నారపురెడ్డి మౌర్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో మల్లికార్జునుడు, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఆర్లబండలో
## చిన్నారిపై పిచ్చికుక్క దాడి
8లో



## క్రీడలు యువత జీవితాన్ని మారుస్తాయి
8లో

## రాష్ట్రంలో వేగంగా
# అభివృద్ధి పనులు పూర్తి

- ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఆంధ్ర రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ సర్కిల్‌లో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, చైర్‌పర్సన్ మాబున్నీసా, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, డీఆర్వో పుల్లయ్య, తదితరులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిలు

ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన గొప్ప మిగతా 2లో

# కర్నూలు కరవు జిల్లా

(మొదటిపేజీ తరువాయి)

కర్నూలు అర్బన్, మద్దికెర, మంత్రాలయం, నందవరం, ఓర్వకల్లు, పత్తికొండ, పెద్దకడుబూరు, వెల్దుర్తి, ఎమ్మిగనూరు మండలాల కరవు మండలాలుగా ప్రకటించారు. అలాగే నంద్యాల జిల్లాలోని బనగానపల్లె, మిడుతూరు, పగిడ్యాల, గడివేముల, బేతంచర్ల మండలాలను కూడా కరవు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. పాణ్యం మండలంలో మధ్యస్త పరిస్థితులు ఉన్నట్లు గుర్తించింది.

విభజిత కర్నూలు జిల్లాలో 4,21,560 హెక్టార్లలో పంటలు సాగు చేయాల్సి ఉండగా ఈ ఏడాది ఖరీఫ్‌లో 4,11,677 హెక్టార్లలో రైతులు పంటలు సాగు చేశారు. ఈ ఏడాది సీజన్ ప్రారంభంలోనే వరుణుడు మురిపించడంతో 12,909 హెక్టార్లలో వరి సాగు చేయాల్సి ఉండగా, 12,563 హెక్టార్లలో సాగు చేశారు. పెద్ద ఎత్తున వరి సాగుకు రైతులు ముందడుగు వేస్తోంటే హెచ్చరించాల్సిన అధికారులు మిన్నకుండి పోయిన కారణంగా మొత్తం పంట నష్టపోవలసి వచ్చింది. అలాగే ఖరీఫ్‌లో కీలకమైన పత్తి పంట కూడా పెద్ద ఎత్తున సాగు చేశారు. 2,50,827 హెక్టార్లలో పంట సాగు చేయాల్సి ఉండగా, 1,97,045 హెక్టార్లలో సాగు చేశారు. అలాగే 66,568 హెక్టార్లలో వేరుశనగ సాగు చేయాల్సి ఉండగా, 30,751 హెక్టార్లలో సాగు చేశారు. మిర్చి సాధారణ సాగు 19,864 హెక్టార్లుగా ఉండగా 59,894 హెక్టార్లలో సాగు చేశారు. మిర్చి సాగు జిల్లాలో ఏడాదికేడాది పెరిగిపోతోంది. గత ఏడాది ఖరీఫ్‌లో మిర్చి సాగు 44,475 హెక్టార్లలో చేశారు. పండు మిర్చికి డిమాండ్ ఏర్పడుతుండడంతో సాంప్రదాయ పంటలను కాదని ఈ పంటల వైపు జిల్లా రైతులు మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తోంది. ఉల్లి సాధారణ సాగు 15,483 హెక్టార్లు కాగా, 2022లో 23,664 హెక్టార్లలో, 2023లో 16, 865 హెక్టార్లలో సాగు చేశారు. జిల్లాలో సాధారణ సాగుతో పోలిస్తే ఈ ఏడాది 97.66 శాతం పొలాల్లో రైతులు విత్తనాలు వేశారు.





జిల్లా పశ్చిమ ప్రాంతంలో కదిలిన వలస బండ్లు (ఫైల్)

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలతో మురిసిన రైతన్న ఆగమేఘాల మీద పొలం దున్ని వేసిన విత్తనాలు వరుణుడు ముఖం చాటేయడంతో మొలక దశలోనే ఎండిపోయాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కర్నూలు పార్లమెంట్ పరిధిలోని పశ్చిమ ప్రాంతంలో నిరంతరం కరవు పరిస్థితులే ఉంటాయనడంలో అతిశయోక్తి లేదు. ఒకసారి ఒట్టి కరవు కాటేస్తే, మరోమారు పచ్చి కరవు కాటేయడం ఇక్కడి రైతులకు నిత్యకృత్యంగా మారాయి. ఈ కరవు పరిస్థితులను తట్టుకోలేకే ప్రతి ఏటా పశ్చిమ ప్రాంతం నుండి కడుపు చేతపట్టుకుని వేలాది కుటుంబాలు సుగ్గి పేరుతో వలసలు వెళుతుంటాయి. ఈ ప్రాంతం డొక్కల కరవును కూడా చూసిందంటే ఇక్కడి ప్రజల జీవనం ఎంత దుర్భరంగా సాగుతుందన్నది వివరించాల్సిన అవసరం లేనిది. జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజలకు గంజి కేంద్రాలు కూడా ఎరుకేనంటే ఈ ప్రాంతంపై కరవు కాటు ప్రభావం ఎంతో అర్థమవుతుంది. కరవుకు ఈ ప్రాంతం అలవాటు పడిపోయిందని చెప్పాలి.



నిర్మాణంలో ఆగిపోయిన ఆర్‌డిఎస్ రైట్ కెనాల్ తూము

కంటి ముందే నీళ్లు దిగువ ప్రాంతానికి తరలిపోతుంటే కళ్లప్పగించి చూడడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయులు ఇక్కడి రైతన్నలు. తుంగభద్ర జలాలను తమ పంట పొలాలకు మళ్లించే అవకాశం ఉన్నా పట్టించుకోని ఈ పాలకులను ఐదేళ్లకోసారి కొత్త కొత్త ఆశలతో అందలమెక్కిస్తూ వస్తున్నారు. వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల లాంటి కొత్త ప్రాజెక్టులతో తమ పంట పొలాలు సస్యశ్యామలమవుతాయని తెలిసినా పట్టించుకోని ప్రభుత్వాలను నిలదీయలే క ఏటా నష్టపోతోంది ఇక్కడి రైతాంగం. హంద్రీనీవా సుజల స్రవంతి నుండి చెరువులను నింపే ప్రాజెక్టునూ పెండింగ్‌లో పెట్టినా ఇక్కడి అన్నదాతలు అస్సలు పట్టించుకోరు. ఎల్ఎల్‌సి చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితుల్లో ఆ ఆయక ట్టును కూడా ఆదుకునేందుకు నిర్మించిన గురురాఘవేంద్ర ప్రాజెక్టు నిరుపయోగంగా మారి వెక్కిరిస్తున్నా ప్రతి ఏటా వరుణుడిని నమ్ముకుని విత్తనాలు వేసి నష్టపోవడం ఇక్కడి రైతాంగానికి పరిపాటే. తుంగభద్ర నదిలో 50 టిఎంసిల నీటిని పశ్చిమ ప్రాంతానికి ఇచ్చేందుకు అవసరమైన ప్రాజెక్టులను నిర్మిస్తామంటూ అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించిన ఫలితంగా ఈ ప్రాంతాన్ని కరవు కాటేస్తోంది.

వైఎస్సార్సీపి అధికారంలోకి వచ్చాక ఏర్పాటైన ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ కమిటీ వలసలకు అడ్డుకట్ట వేయలేకపోయింది. వలసలను నివారించడం, కరవుకు చిరునామాగా మారిన ఈ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలన్నది గుర్తించేందుకు ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ కమిటి ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యంగా కనిపిస్తున్నా అదింత వరకు ఆచరణలో కనిపించడం లేదు. ప్రతి ఏటా వలసల నివారణకు ఉపాధి హామీ పనులు పెంచాలంటూ నేతల ప్రకటనలు, పెంచేందుకు తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ అధికారులతో సమీక్షలకే అంతా సరిపోతోంది. మరి ఈ ప్రాంత ప్రజల జీవన స్థితిగతులు ఎప్పుడు మారతాయో మరి.

# వరుణదేవుడు కరుణచూపకపాయే...

(మొదటిపేజీ తరువాయి)

పశుగ్రాసమైన వస్తుందని పంటను దున్నేసుకున్న పరిస్థితి.

మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన రైతు ఎల్లప్ప తనకు ఉన్న ఐదు ఎకరాల పొలంలో వేరుశనగ పంటను సాగుచేసుకున్నాడు. తీరా పంట చేతికి అందివస్తున్న సమయానికి వరుణుడి కరుణలేకపోవడంతో పంట కాస్తా వాడిపోవడమే కాక, వేరుశనగ బుడ్డలు సైతం ఎదగకపోవడంతో నిరాశకు గురైయ్యాడు. ఐదు ఎకరాలలో వేరుశనగ సాగుచేసుకోవడానికి సుమారు లక్షన్నర దాకా పెట్టుబడి పెట్టాడు. తీరా పెట్టిన పెట్టుబడి రాదనుకొని, తనకు వ్యవసాయంలో సాయంగా ఉన్న మూగజీవాలను పస్తులుంచడం మంచిదికాదని, వాటికి పశుగ్రాసానికైనా ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో బుధవారం వేరుశనగను తన కాడెద్దులతో కలిసి కన్నీటిపర్యంతంతో, గుండెల్లోని దుఖాన్ని అణచివేసుకుంటూ తన చేజేతులా దున్నేశాడు.

ఇది ప్రస్తుతం వరుణుడి కోసం ఎదురుచూడలేక, చేసిన అప్పులు గుండెలపై భారాన్ని ఎలా మోయాలో తెలియక..... ఇలా పంటలను దున్నేసుకుంటున్న దృశ్యాలు ఎన్నో.....

# ఏ బాధ్యతలు ఇచ్చిన సక్రమంగా నిర్వర్తిస్తా

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా బుధవారం ఎస్‌వి.శివారెడ్డి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. తనకు ఏ బాధ్యతలు అప్పజెప్పిన సక్రమంగా నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందుతానన్నారు. 2011 నుంచి ఇప్పటి వరకు తాను వివిధ పోస్టుల్లో పనిచేశానన్నారు. నిబద్ధతో పనిచేస్తూ తమ విద్యుత్ ధర్మాన్ని నెరవేరుస్తూ పోయినట్లుయితే పదవులు వాటి అంతటికవే వెతుకుతూ వస్తాయని తెలిపారు.

## కరువు మండలంగా ప్రకటించేందుకు
# ఎమ్మెల్యే శ్రీదేవమ్మ హామీ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు ఎమ్మెల్యే శ్రీదేవమ్మ హామీ ఇచ్చినట్లు వైకాపా మండల కన్వీనర్ జిట్టా నగేష్‌యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తుగ్గలి మండలంలో రైతులు పంట సాగు ఎక్కువ చేశారనే కారణంతో కరువు మండలంగా అధికారులు ప్రకటించలేదన్నారు. అయితే వర్షాలు సక్రమంగా రాకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయాయన్నారు. అందువల్ల ఈ విషయాన్ని ఎమ్మెల్యే శ్రీదేవ్మమ్మ దృష్టికి మండల వైకాపా నాయకులు తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వ్యవసాయ మంత్రి కాకానిగోవర్ధన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఖచ్చితంగా తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటిస్తారన్నారు. ఈ విషయంపై రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి పనులు పూర్తి



వైయస్సార్ సెంటినరీ హాలులో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ, పాపిరెడ్డి



ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

మహానీయులు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పొట్టి శ్రీరాములులాంటి వ్యక్తుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కలెక్టర్ ఆక్షాంక్షించారు. అనంతరం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాలాఉలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, అబ్దుల్ కలాం, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు తదితరులు పూలమాలలు వేసి నివాళుల్పించారు. పాపిరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రమన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తమకు అన్యాయం జరుగుతుందంటూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని అమరజీవి పొట్టి శ్రీరాములు డిమాండ్ చేశారన్నారు. 58రోజుల పాటు అంకుంఠిత ఆమరణ నిరాహారదీక్ష చేసి 1952 డిసెంబర్ 15వ తేదీన ప్రాణత్యాగం చేసి తుది శ్వాసను విడిచారన్నారు. అనంతరం 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం కర్నూలు రాజధానిగా ఏర్పడిందన్నారు. అనేక సంప్రదింపులు తరువాత 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాజధానిగా సంపూర్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైందన్నారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణం కూడా వదులుకొనేందుకు సిద్ధమైన శ్రీరాములు దగ్గర నుంచి మనం ఎంతో నేర్చుకోవాలన్నారు. నిజ జీవితంలో విజయవంతం కావాలంటే ఒక గమ్యం ఏర్పాటు చేసుకుని దాన్ని సాధించేందుకు ఎంత కష్టనష్టాలనైనా ఓర్చుకుని పనిచేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరత్నాలు, అభివృద్ధి కార్యక్రమాల చాయాచిత్ర ప్రదర్శనను కలెక్టర్‌తో పాటు పలువురు తిలకించారు.



నృత్య ప్రదర్శనలు చేసిన వారికి మెమోంటో అందజేస్తున్న కలెక్టర్



నృత్య ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

# అక్రమంగా మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు

**– సీఐ ఎరిషావలి, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి**



వివరాలు వెల్లడిస్తున్న సీఐ ఎరిషావలి, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** అక్రమంగా మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోసిగి సీఐ ఎరిషావలి, కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వల్లూరు గ్రామం వద్ద తుంగభద్ర నది ఒడ్డున కోసిగి మండలం కడిదొడ్డి గ్రామానికి చెందిన గోతులదొడ్డి బెండప్ప, గౌడ య్యగారి తిమ్మయ్యలు కలిసి కౌతాళం, కోసిగి మండలాలకు అక్రమంగా కర్ణాటక మద్యం సరఫరా చేస్తూ పట్టుబడడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి కర్ణాటక మద్యం (టెట్రా ప్యాకెట్లు) 15 బాక్సులను, ఒక మోటార్ సైకిల్, ఒక తెప్పను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారిపైనా అయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మేరకు సీఐ ఎరిషావలి ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రంగన్న, నరేంద్ర, భాస్కర్, మద్దిలేటి, వీరేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# సీ రాక్ హైస్కూల్‌లో విద్యార్థి అదృశ్యం




సిరాక్ స్కూల్ దృశ్యం



అదృశ్యమైన ఉమేష్‌కుమార్ (ఫైల్)

**కర్నూలు,క్రైం మేజర్‌న్యూస్ :** నగరంలోని గడియారం ఆసుపత్రి వద్ద నివాసముంటున్న జయంత్‌లాల్ కుమారుడు ఉమేష్(14) అనే యువకుడు సీరాక్ స్కూల్ నుండి అదృశ్యమైనట్లు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జయంత్‌లాల్ (అంబికా పానీపూరి షాప్) యజమాని కుమారుడు ఉమేష్ కుమార్ స్థానిక సీరాక్ హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడని, సోమవారం స్కూల్‌కు వెళ్లిన ఉమేష్‌కుమార్ మంగళవారం రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో తండ్రి స్కూల్ వద్దకు వెళ్లి తన కుమారుడు ఇంటికి రాలేదని స్కూల్ యాజమాన్యాన్ని అడుగగా గత నెల 26 వ తేది నుండి స్కూల్‌కు మీ అబ్బాయి రావడం లేదని నిర్లక్ష్య సమాధానం చెప్పారని తెలిపారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో అబ్బాయి తండ్రి జయంత్ లాల్ స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సి.ఐ పవన్‌కుమార్ తెలిపారు. గత 6 నెలల క్రితం కూడా స్కూల్‌లో నుండి ఇద్దరు విద్యార్థులు అదృశ్యమై వారం తరువాత పోలీసుల ప్రమేయంతో దొరికారు. ప్రస్తుతం ఈ విద్యార్థి కూడా అదే స్కూల్ నుండి అదృశ్యం కావడంతో స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. దీని పైన జిల్లా విద్యాశాఖాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి మరీ..

**SANTHIRAM COLLEGE OF PHARMACY**

(Approved by AICTE & PCI, New Delhi – Affiliated to JNTUA, Anantapuram )
Accredited by NAAC with Grade A+
2(f) Recognition by UGC Act,1956., An ISO 9001:2015 Certified Institute
NH 40, **NANDYAL** – 518501, AP. **Web:**srcpnandyal.com

**M.PHARMACY SPOT AND CAT 'B' ADMISSIONS' 2023-24**

For a few unreported / vacant seats in **M.Pharmcy Cat 'A'** and **Cat 'B'** (Pharmaceutics, Pharmaceutical Analysis, Pharmacology and Industrial Pharmacy) after the completion of final phase counseling of this Institution. The interested, eligible candidates can attend along with all their educational proofs on **03/11/2023**, by 10.00 am at Principal's office.

The admissions will be made as per the guidelines of the convener, APPGECET-2023.

Cont. No.: 9866308468 **PRINCIPAL**

## విద్యార్థినీలకు వ్యాసరచన పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

నగరంలోని కేవీఆర్ కళాశాలలో బుధవారం విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌ను పురస్కరించుకొని బుధవారం విద్యార్థినిలకు సే నో టు కరప్షన్ కమిట్ టు ది నేషన్ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కర్నూలు అశోక్‌నగర్ యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతిభ కనబరచిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశబూరు. ఈ కార్యక్రమంలో కేవీఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దేవి, డిప్యూటీ రీజినల్‌హెడ్ అనంతకుమార్, రీజినల్స్ విజిలెన్స్ అధికారి రాజశేఖర్, బ్యాంక్ చీఫ్ మేనేజర్ శ్రీహరి పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఆట కట్టించిన ఆళ్లగడ్డ పోలీసులు

**పోలీసుల అదుపులో ముగ్గురు మోసగాళ్లు**

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలకు పాల్పడే ముగ్గురిని ఆళ్లగడ్డ పోలీసులు ఎంతో చాకచక్యంగా పట్టుకొని వారి ఆట కట్టించారు. ఇందుకు సంబంధించి రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం డిఎస్పి వెంకట్రామయ్య తెలిపిన వివరాల మేరకు.. చాగలమర్రికి చెందిన హాజీరాంబి అను మహిళకు ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి ఆరోగ్యశ్రీ హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి మాట్లాడుతున్నానని పరిచయం చేసుకుని, మీ ఇంట్లో ఎవరైనా చనిపోయారా? ఒకవేళ ఎవరైనా చనిపోయి ఉంటే మీకు 35,000 రూపాయలు ఆరోగ్యశ్రీ ద్వారా వస్తుందని మీ ఫోన్ పే నెంబర్ చెప్పండి అని అడిగాడు. ఆమెకు ఫోన్ పే లేకపోవడంతో తమ్ముడు వరస అయ్యే ఫక్రుద్దీన్ అనే వ్యక్తికి చెప్పగా అతను ఆ గుర్తుతెలియని వ్యక్తితో మాట్లాడగా, నీ ఫోన్లో జీరో బ్యాలెన్స్ ఉంటేనే డబ్బు వస్తాయి నీ అకౌంట్లో ఉన్నవి నేను పంపే యూపీఐ ఐడికి పంపించు నీకు మొత్తం డబ్బులు ఆరోగ్యశ్రీ డబ్బుతో పాటు తిరిగి పంపిస్తామని చెప్పాడు. దాంతో ఫక్రుద్దీన్ అతని మాటలు నమ్మి అతను పంపిన యూపీఐ ఐడిని క్లిక్ చేసి ఫోన్ పే ద్వారా రెండు దఫాలుగా మొత్తం 18,998 రూపాయలు పంపినాడు. ఎంతసేపటికి ఫోన్ పే లో డబ్బు రాకపోవడంతో సదరు బాధితుడు ఆ గుర్తు తెలియని వ్యక్తికి ఫోన్ చేయగా అతని ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దాంతో మోసపోయానని తెలుసుకున్న ఫక్రుద్దీన్ ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి సూచనల మేరకు, నంద్యాల అడిషనల్ ఎస్పీ వెంకట్ రాముడు మరియు ఆళ్లగడ్డ డిఎస్పి వెంకటరామయ్య పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ సీఐ హను మంతు నాయక్, రూరల్ ఎస్సై నరసింహులు ఈ సైబర్ కేసును ఛాలెంజ్ గా తీసుకొని దర్యాప్తు ముమ్మరంగా కొనసాగించారు. సాంకేతిక నైపుణ్యము ఆధారంగా ఇందులో ముద్దాయిలను గుర్తించారు. అందులో భాగంగా బుధవారం చాగలమర్రి గ్రామంలో నిప్రొద్దుటూరు రోడ్డు వద్ద ఈ కేసులో ముద్దాయిలు వీరనాల బాలాజీ, ఆవుల శ్రీరామ్, గిడ్డంగి మాబు హుస్సేన్ లను అరెస్టు చేసి రెండు లక్షల 71 వేల రూపాయలు నగదు, నాలుగు గ్రాముల తూకం ఉన్న రెండు బంగారు నాణేలు వాటి విలువ 26,677 రూపాయలు స్వాధీనపరుచుకున్నారు. అంతేకాకుండా ఈ కేసులో ఫిర్యాది ఫక్రుద్దీన్ సైబర్ సెల్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయగా అకౌంట్లు ఎటువంటి లావాదేవీలు జరగకుండాఫ్రీజ్ చేసిన 18,998 రూపాయలతో కలిపి మొత్తం 3,16,675 రూపాయలు, అలాగే మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా సరే లింకు పంపించిన క్లిక్ చేయకుండా, ఎవరికి ఓటిపిలు చెప్పకుండా జాగ్రత్త వహించవలసిందిగా కోరారు. ఈ సైబర్ నేరగాళ్ల ద్వారా 17 మంది మోసపోయినట్లు గుర్తించామన్నారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ హనుమంతు నాయక్, రూరల్ ఎస్సై నర్సింహులు సిబ్బంది పాల్గొన్నారు.






## లక్కసాగరం మాజీ ఎమ్పీటీసీ సభ్యురాలు మృతి



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్:**

మండల పరిధి లోని లక్కసాగరం గ్రామంలో మాజీ ఎమ్పీటీసీ సభ్యు రాలు మాదిగ రంగమ్మ (60) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్కసాగరంలక్ష్మి రెడ్డి, పి రామకృష్ణా రెడ్డి, యువ నాయకులు విజయరెడ్డి, ఇంకా పలువురు నాయకులు తరలివచ్చి నివాళులు అర్పించారు. అనంతరం మృతిరాలి కుటుంబ సభ్యులను ఓదార్చరు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



మద్యం ప్యాకెట్లతో పోలీసులు

**మంత్రాలయం రూరల్; మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరంగ్రామం లో అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా, పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకొంది. మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి కడతట్ల ఉరుకుంద కర్ణాటక రాష్ట్రానికి చెందిన రెండు బాక్సుల టెట్రాప్యాకెట్లను కర్ణాటక నుండి తరలిస్తుండగా, మాధవరం గ్రామం జెడ్పిహెచ్ఎస్ స్కూలు సమీనంలో దాడులు నిర్వమించినుట్ల పట్టుకున్నటుల్ల ఎస్.ఐ కిరణ్ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది భాస్కర్, వీరాంజనేయులు ఉన్నారు. అతనిపై కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు.

## సిపిఎం పార్టీ సభ్యత్వానికి రాజీనామా

**సిపిఎం పార్టీకి,సభ్యత్వానికి రాజీనామా చేసిన గని**



**పాములపాడు,మేజర్‌న్యూస్ :** గతకొన్ని సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో కొనసాగుతున్న గని ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సిపిఎం ప్రజా సంఘాల్లో పనిచేసి పార్టీ సభ్యత్వం తీసుకొని పార్టీలో గ్రామ, మండల,డివిజన్ స్థాయిలో బాధ్యతలతో ప్రజలకు సేవ చేయడం జరిగిందని అన్నారు. అనేక ఉద్యమాల్లో పాల్గొని కేసులను సైతం లెక్కచేయకుండా పేద బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సమస్య లపై పోరాటాలు చేయడం జరిగిందన్నారు. కమ్యూనిస్టులపై సానుకూల వాతావరణాన్ని పాములపాడు మండలంలో నెలకొల్పేందుకు కృషి చేశానని అన్నారు. గతంలో పోరాటాలకు ఇప్పుడున్నటువంటి నాయకత్వంలో పనిచేయటంలో సరైనటువంటి అభిప్రాయం లేక సిపిఎం పార్టీ సభ్యత్వానికి ప్రజా సంఘాలకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## గృహ రుణాలు అందించేందుకు వృద్ధి హెూం ఫైనాన్స్ సిద్ధం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** చిన్న తరహా గృహ రుణాలు, వ్యాపార అభివృద్ధి పెంపొందించుకునేందుకు వీలుగా వృద్ధి హెూం ఫైనాన్స్ సిద్ధంగా ఉందని ఎండి, సీఈవో సుంకు రామ్ నరేష్ పేర్కొన్నారు. సహా వ్యవస్థాపకులు సందీప్ అరోరా, చీఫ్ ఫైనాన్షియల్ అధికారి సునీల్ మెహతాతో కలిసి ఆయన మాట్లాడుతూ బెంగళూరు కేంద్రంగా 2022లో మా సంస్థ ప్రారంభించామన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో గృహ, వ్యాపారాలకు సంబంధించిన రుణాలు అందించేందుకు సిరీస్‌ఏలో భాగంగా ఎలివేషన్ క్యాపిటల్ నుండి రూ. 150 కోట్లను ఇప్పటికే సమీకరించినట్లు వెల్లడించారు. అచ్చిర కాలంలోనే వందలాదిమంది వినియోగదారులకు రూ.8-10 లక్షల పరిమాణంలో గృహ రుణాలు పొందడంలో సహాయం చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో సెమీ-అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు యాక్సెస్‌ను విస్తరించేందుకు వృద్ధి ఫైనాన్స్ సంస్థ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మరిన్ని www. vridhihome finance. com,లింక్ డీల్ https:// www.linkedin.com/ ను సంప్రదించాలని సూచించారు.

## మాదిగల విశ్వరూప మహాసభలను జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** మందకృష్ణమాదిగ ఆదేశాలనుసారం ఈనెల 11వ తేదిన హైదరాబాదులో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభను మండలంలోని మాదిగలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథం పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటాలకు మాదిగలు సిద్దంకావాలన్నారు. కావున మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేసి మాదిగల సత్తా చూపాలన్నారు. అనంతరం మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పిఎస్ నాయకులు రెడ్డిపోగు భాస్కర్‌మాదిగ, గిడ్డయ్యమాదిగ, ఎర్రబజారు మాదిగ, జగ్గుల బజారుమాదిగ, రెడ్డిపోగు ప్రకాష్‌మాదిగ, రెడ్డిపోగు రత్నమయ్య మాదిగ, నాయకంటి దేవదానంమాదిగ, కె.మోషమాదిగ, నాయకంటి సూర్యచంద్రమాదిగ, పడి సుంకన్నమాదిగ, బోయినపల్లె దేవరాజుమాదిగ, కోళ్ళఫారం సూరి, పి.బజారు, సౌలురాజు, కలుగొట్ల వెంకటేష్, సురేష్, పి.బజారు, కార్తిక్, పవన్, సూరి, రాజేష్, మద్దయ్య, లక్ష్మన్న, నాయకంటి సుధాకర్, కె.రత్నం, అంజిలు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా మహిళా మోర్చా నూతన కార్యవర్గం నియామకం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** భారతీ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా కార్యవర్గాన్ని బుధవారం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు బత్తిని స్వాతి ప్రకటించారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా దన లక్ష్మి,శివ శంకరమ్మ,మధుర,శ్రీవాణి,మను ప్రియా రెడ్డి, మల్లీశ్వరి,ప్రధాన కార్యదర్శులుగా వీరమ్మ,అరుణ, కార్యదర్శులుగాభాగ్యలక్ష్మి,మంజుల,రమా దేవి, పద్మ, జ్యోతి,అనసూయకోశాధికారిగారేష్మా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఉషారాణి,సుమిత్ర,లక్ష్మి, మధురలను నియమించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వాతి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లా కమిటీకి అభినందనలు తెలుపుతూ కమిటీ సభ్యులందరూ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల గంగాధర్ జిల్లా కార్యదర్శి ప్రసాద్ రాజు, రాష్ట్ర నాయకులు తూము శివారెడ్డి కిసాన్ మోర్చా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఆళ్ళగడ్డ మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ పట్టణంలో స్వామి వివేకానంద విశ్వ మానవ సేవ సమితి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంత మార్కెట్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రత్యేకించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెబుతూ తెలుగు ప్రజల కోసం ఆత్మార్పణ గాంచినటువంటి మహోన్నత వ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములని అలాగే తెలుగువారి ఐక్యతను తెలుగు ప్రజల మనోభావాల కోసం పోరాడిన మహనీయుడు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణత్యాగం చేసి తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రాన్ని అందించినటువంటి మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని తెలుగు ప్రజలు ఆ మహనీయుడు అందించిన ప్రత్యేక రాష్ట్ర ఫలాలను సముద్రం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు వర్ధనా చారి, సభ్యులు గుండా రవి,చిరంజీవి, హరి, రాజశేఖర్, మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న వివేకానంద సంస్థ సభ్యులు

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులు



విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బింగుమళ్ళ శ్యామ్‌సుందర్ గుప్త ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా ఏపీ ఆర్యవైశ్య మహాసభ పలిటికల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్‌లాల్ పాల్గొని సంజీవనగర్ గేట్‌లో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ప్రసాద్, మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి రామకృష్ణ, కార్యదర్శులు శివశంకర్, సుబ్బారావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి జనార్ధన్, రవిప్రకాశ్, కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి జంప్‌రోప్ ఎంపిక పోటీలు ప్రారంభం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లాస్థాయి జంప్‌రోప్ ఎంపిక పోటీలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రధాన శిక్షకులు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. బుధవారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లాస్థాయి జంప్ రోప్ ఎంపిక పోటీలను జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్, జిల్ల కార్యదర్శి జోసెఫ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ కోచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు ఈ నెల 11, 12వతేదీల్లో నంద్యాల జిల్లా మిడుతూరు జరుగబోయే రాష్ట్ర స్థాయి జంప్‌రోప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. జిల్లా క్రీడాకారులు పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యక్షుడు జాకీర్‌హుస్సేన్, వ్యాయామ అధ్యాపకులు రాగన్న, అరుణ, కరుణకుమారి, సావిత్రి, నాగరాజు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

## లైంగిక వేధింపుపై అవగాహన సదస్సు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

నగరంలోని కింగ్‌మార్కెట్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం బాలికలపై లైంగిక వేధింపులపై దిశా వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. దిశా వన్‌స్టాప్ సెంటర్ న్యాయవాది శిల్ప దిశా వన్‌స్టాప్ సెంటర్ సేవలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, విద్యార్థి దశ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షక అధికారులు నాజియా, కృష్ణవేణి, పాఠశాల హెచ్‌ఎం పుష్పరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో మండల అభివృద్ధి చేద్దాం.. ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వీరభద్రుడు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా అమలు చేస్తున్నారని చాగలమర్రి మండల పరిషత్ అధ్యక్షుడు వీరభద్రుడు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ మహబూబ్ దౌలా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ వీరభద్రుడు అధ్యక్షత వహించారు. సమావేశానికి హాజరైన అన్నీ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ఆయన సంక్షేమం, అభివృద్ధిపై సమీక్షించారు.వైద్యఆరోగ్యసేవలపై స్థానిక వైద్యాధికారి షేక్.ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రభుత్వం గత నెలలో మండలంలో నిర్వహించిన 16 జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాల్లో సుమారు 6530 మంది వైద్య సేవలు అందాయన్నారు. అలాగే 2580 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. వారికి త్వరలోనే కంటి అద్దాలు ఇళ్ల వద్దకే తీసుకెళ్ళి పంపిణి చేస్తామన్నారు. 238 మందికి కంటి అద్దాలు అందజేశామన్నారు.సాధారణ కాన్పుల నిర్వహణలో చాగలమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 5వ స్థానంలో ఉందన్నారు. ఉపాదిహామి పథకంపై సమీక్ష నిర్వహిస్తుండగా, మండలంలో ఉపాధిహామి పనుల్లో పనిచేయని వారికి జాబ్ కార్డులు మంజూరు చేసి వారి పేరు మీద మస్టర్లలో హాజరు వేసుకుంటున్నారని, అంతే కాకుండా పని చేయకుండనే కొలతలు నిర్వహించి, బిల్లులలో అవినితి, అక్రమాలకు సంబంధిత సిబ్బంది పాల్పడుతున్నారని కో-ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం ఆరోపించారు. మండలంలో ఉపాధి హామి పనులను రైతులకు ఉపయోగపడే వ్యవసాయ పనులకు అనుసంధానం వర్షాభావ పరిస్థితుల వలన వ్యవసాయానికి 7 గంటలు మాత్రమే విద్యుత్తు సరఫరా వస్తుందన్నారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వం నిధులలో 90 స్థంభాలు మండలంలో మరమ్మత్తులకు మంజూరు చేశారని, వాటి వినియోగానికి ప్రతిపాధనలు ఇస్తే వెంటనే ఏర్పాటు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. పశువైద్య శాఖ అధికారి సాయిబాబా మాట్లాడుతూ ఈ ఎడాది 14000 జీవాలకు నట్టల నివారణ టీకాలు వేశామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద 100 గొర్రెలు, 10 విత్తన పొట్టేళ్ళకు సంబంధించి రూ.10.00 లక్షల రూపాయల రుణాలను సబ్సిడి మంజూరు చేస్తుందని, దరఖాస్తు చేయదలచిన వారికి వివరాలు తెలియజేస్తామన్నారు. సమావేశానికి కెసి కెనాల్, తెలుగంగ, ఆర్టీసీ అధికారుల గైర్హాజరు కావడం పట్ల ఎంపీపీ, ఎంపీడిఓలు మండి మండిపడ్డారు. ఐసీడీఎస్ సుపర్వైజర్ సుశీలమ్మ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో పౌష్టికాహార స్టాల్సు ఏర్పాటు చేసి గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించామన్నారు. అలాగే 153 మంది రక్త హీనత, బరువు తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి కావలసిన విటవిన్లు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించామన్నారు. నంద్యాల జిల్లా అన్నీ రంగాల్లో అభివృద్ధి చేందుతుందని, విద్యా రంగంలో కూడా అభివృద్ధి చెందటానికి కొన్ని పాఠశాలలను గుర్తించి, 3వ తరగతి విద్యాలర్థులకు ఈ నెల 3న ఎస్‌ఈఎస్ పరీక్షలను నిర్వహిస్తున్నామని ఎంఈఓ అనురాధ తెలిపారు. తహశీల్దార్ సుభద్రమ్మ మాట్లాడుతూ మండలంలో 16009 రేషన్ కార్డులుండగా వాటిలో 1206 కొత్త కార్డులు మంజూరయ్యాయన్నారు. మండలంలో 40093 ఓటర్లు నమోదు అయినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మండల విస్తరణాధికారి సుదర్శన్ రావు, ఎంఈఓ అనురాధ, ఉప మండల అధ్యక్షురాలు ఆశీర్వాదమ్మ, ఎంపీటీసీలు లక్ష్మిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఫయాజ్, పరికూటి వెంకటరాముడు, బేబమ్మ, శంషాద్, షాహిదా, ఎద్దుల రాజేశ్వరి, సర్పంచులు గోవిందయ్య, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, మండల అధికారులు ఏఈలు షాజహాన్, కొండారెడ్డి, జగ్గయ్యపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో టిడిపి గెలుపు ఖాయం - మాజీ ఎమ్మెల్యే బుడ్డా

**-అమరజీవి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీకి, మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలు అండదండలు ఎప్పుడు ఉంటాయని, రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలుపొందుతుందని శ్రీశైలం నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం చంద్రబాబు బెయిల్‌పై విడుదల కావడంతో పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్‌చేసి సంబరాలు చేశారు. అనంతరం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుడ్డా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బుడ్డా మాట్లాడుతూ ఓటమి భయంతోనే చంద్రబాబును అరెస్టు చేయించారని, కాని బాబుపై ఆరోపణలు చేస్తు అక్రమంగా అరెస్టు చేయించారే కాని ఆధారాలు చూపించలేకపోయారని విమర్శించారు. ఒక్కచాన్స్‌తో అధికారం చేపట్టిన జగన్ రాక్షస పాలన చేస్తు రాష్ట్రాన్ని అదోగతి పాలు చే శారని విమర్శించారు. బాబుపై ప్రజలంతా నమ్మకంతో ఉన్నారని, పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో నిరసనలు తెలిపారని, వైసిపి చేస్తున్న కుట్రప్రజలకు తెలుసునని అన్నారు. భవిషత్ గ్యారెంటి కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరించడంతో పాటు బాబు అందించే పథకాలను అవగాహన కల్పిస్తామని అన్నారు. అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్న నియోజకవర్గ ఎమ్మెల్యే ఏమి చేశాడో చూపించాలని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి అంతా తానే చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రితో పాటు ఎమ్మెల్యే,మంత్రులు అబద్దాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఓటుద్వారా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలని, రాష్ట్రానికి పూర్వవైభవం రావాలని అది టిడిపితోనే సాధ్యమని, ప్రజల ఆశీర్వాదంతో అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యవక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవిందరెడ్డి, గిరిరాజు, కలిముల్లా, పట్టణ అధ్యక్షులు వేణు, రవిప్రసాద్, నాగూర్‌ఖాన్, అబ్దుల్లాపురం బాష, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకుంటున్న మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

## వైకాపా నేతలను ఇంటికి పంపాలి

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఒకవైపున వర్షాలు లేక మరోవైపు సాగునీరుఅందక పంటలు ఎండిపోతుంటే కనీసం రైతులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైకాపా నాయకులను రాష్ట్రం నుండి తరిమివేయాలని మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. బుధవారం పెద్దకడుబూరు మండల పరిధిలోని తారాపురం,రంగాపురం, చిన్నకడుబూరు,గ్రామాలలో క్లస్టర్ ఇంచార్జి నరవ రమాకాంతరెడ్డి అధ్యక్షతన జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా తారాపురం గ్రామంలో శ్రీ శ్రీ గిడ్డాంజినేయ స్వామి దేవాలయానికి వెళ్ళి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు ఇంటింటికి వెళ్ళి ప్రజాసమస్యలుఅడిగి తెలుసుకున్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకుఅందజేస్తున్నా సంక్షేమపథకాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రజలకుమంచి జరగాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమనీ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అలాగే వై. బాలనాగిరెడ్డిని మంత్రాలయం నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయితే ఇసుకను అక్రమంగా రావాణా చేసుకోవడమే తప్పానియోజకవర్గానికి అభివృద్ధి చేసిందేమిలేదని అయన అన్నారు. అలాగే నియోజకవర్గంలో రోడ్లు అద్వాన స్థితిలోఉన్న వాటినిఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఒక్కసారి ప్రజలు అవకాశం ఇచ్చి నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే తనసత్తా ఏమిటోచూపిస్తానని అయన అన్నారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గ బాధ్యులు లక్ష్మన్న. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి. రాష్ట్ర టిడిపిరైతు విభాగం అధికార ప్రతినిది రమాకాంతరెడ్డి. మండల టిడిపి కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న. భరత్ స్వామి, తలారి అంజి, క్రిష్ణ, దశరథరాముడు, ఎంజినరసన్న వీరేష్ గౌడు, నరసింహులు శివప్ప, బోగ్గుల నరసన్న, మహదేవ్, నల్లారెడ్డి. పాల్గొన్నారు.



# దోచుకున్నది వైకాపా నాయకులు కేసులేమో టిడిపి నేతలకా..సిగ్గుచేటు


కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరకాలంలో వైకాపా నాయకులు మద్యంలో అక్రమంగా దోచుకుంటూనే, టిడిపి నేతలపై కేసులు బనాయించడం సభ్యసమాజానికి సిగ్గుచేటని టిడిపి బీసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బీసి సంక్షేమ సంఘ జాతీయ కన్వీనర్ వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు జైలు నుండి బయటకు వచ్చిన ఆనందం వ్యక్తం చేస్తూ, టిడిపి జాతీయ కార్యాలయం ఆదేశానుసారం, చంద్రబాబు హయాంలో మద్యం కుంభకోణం జరిగిందంటూ చంద్రబాబునాయుడు, కొల్లు రవీంద్రలపై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ.... భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామంలో వై.నాగేశ్వరరావుయాదవ్, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మినారాయణయాదవ్‌ల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొల్ల రామ్మోహన్‌యాదవ్, మల్లికార్జున, కోదండరామయ్యయాదవ్, సందీప్, అనుదీప్, మాధవరాజు, పాల రామకృష్ణ, ఆదినారాయణ, మాజీ సర్పంచ్ బోయ రామకృష్ణ, పుల్లయ్య, ఉపసర్పంచ్ నాగేంద్ర, సురేంద్ర, లక్ష్మయ్య, పుల్లయ్య, తిమ్మగురుడు, బింగి సుబ్బయ్య, సుంకన్న, చంద్ర, మద్దికేరి రాము, మహేష్, నాగభూషణం, బలరాముడు, రంగడు, గోవిందు, వేణు, కంబగిరి, చంద్రుడు, ముని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లమలలో మొదటి సారిగా గడ్డి జాతుల పై సర్వే

### గడ్డి జాతుల గుర్తింపు మరియు గడ్డి భూముల నిర్వహణ'పై రెండు రోజుల వర్క్‌షాప్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** గుండ్ల బ్రహ్మేశ్వర అభయారణ్యంలో మొదటిసారిగా నంద్యాల డి ఎఫ్ఓ వినీత్‌కుమార్ అధ్వర్యంలో గడ్డి జాతుల గుర్తింపు మరియు గడ్డి భూముల నిర్వహణ'పై రెండు రోజుల వర్క్‌షాప్ మరియు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వర్క్ షాప్ నకు ఉత్తరాఖండ్‌కు చెందిన గడ్డి జాతుల నిపుణుడు మనోజ్ చంద్రన్ హాజరై నల్లమల అడవిలోని సహజమైన గుండ్ల బ్రహ్మేశ్వరం అభయారణ్యంలో వివిధ గడ్డి జాతుల గుర్తింపుపై అటవీ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్‌టీఆర్)లో గడ్డి జాతుల పెంపకంపై ఇంత దృష్టి పెట్టడం ఇదే తొలి సారి అన్నారు. కేవలం 2 రోజుల్లో 50 కంటే ఎక్కువ రకాల గడ్డి జాతులు గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా నంద్యాల డి ఎఫ్ ఓ వినీత్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ వ్యవస్థకు గడ్డి చాలా ముఖ్యమైనదన్నారు. గడ్డి జాతులను సంరక్షించాలన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో ఎన్ఎస్‌టీ ఆర్ ఎస్‌లోని ఆత్మకూర్, మార్కాపూర్, గిద్దలూరు డివిజన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుంది

### సమావేశంలో వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి గుర్తింపు, ఇవ్వలేదని కార్యకర్తల ఆవేదన

**పాములపాడు,మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే అంశంపై మండలంలోని ముఖ్య కార్యకర్తలకు నాయకులకు సర్పంచ్ జడ్పిటిసి లకు సచివాలయ కన్వీనర్లకు సమావేశం వైసిపి మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర రెడ్డి అధ్యక్షన నిర్వహించారు ఈ సందర్భంగా ఐపాక్ వారు జగన్ ఎందుకు ఆంధ్రప్రదేశ్ కు కావాలని విషయంపై వివరించారు.అనంతరం గ్రామాల నాయకులు సర్పంచులు మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వలేదని గ్రామాలలో ఓ వర్గం వారికే గుర్తింపు ఇచ్చారని తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు ప్రతిపక్ష పార్టీలో ఉన్న వారికి కూడా ప్రాధాన్యత ఇచ్చి పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడే వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తపరిచారు. సచివాలయ కన్వీనర్ల ఇన్చార్జి తెలుగు నాగరాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడి ఎమ్మెల్యే విజయానికి కృషి చేశామని కానీ ఎలాంటి గుర్తింపు మాకు ఇవ్వలేదని అన్నారు ఈసారైనా అధిష్టానం మంచి అభ్యర్థులను ఎంపిక చేయాలన్నారు ఎల్వీ రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో టిడిపి వాళ్లకే పని చేసి పెట్టారని పార్టీ కోసం కష్టపడే వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు మరి కొంతమంది నాయకులు కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు అనంతరం వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి మాట్లాడుతూ గడచిన కాలంలో తప్పిదాలను అధిష్టానానికి తీసుకెళ్తానని అసమానతలు లేకుండా పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త గట్టిగా కృషి చేయాలని ఈసారి పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పనిసరిగా ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు బైరెడ్డి సిద్దార్థ రెడ్డి నాయకత్వంలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మద్దూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి చెలిమిల్ల సర్పంచ్ చంద్రారెడ్డి ఎంపీటీసీ సురేష్ తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్ రుద్రవరం సర్పంచ్ రామస్వామి మిట్టకందల సర్పంచ్ చింతల నారాయణ వేంపేట సొసైటీ డైరెక్టర్ గోపాల్ నాయకులు చౌడయ్య,వెంకటేశ్వర రెడ్డి, బంగారు బాష, జబ్బార్, బాల సుబ్బారెడ్డి, అంబయ్య, ప్రభాకర్ , మధుసూదన్ రావు, మధుసూదన్ రావు,ఎల్ల గౌడ్ శ్రీనివాసులు ,శేషు, లింగస్వామి, ఓబన్న గౌడ్,రాజశేఖర్, దేవదాసు, గ్రామాలలోని కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆఫ్ క్యాంపస్ నియామకాలు నిరుద్యోగులకు సువర్ణ అవకాశం


కరపత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో రావుస్ కళాశాలఆధ్వర్యంలో హెట్రో డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారిచే ఆఫ్ క్యాం పస్ నియామకాలు రావూస్ డిగ్రీ కళాశాలలోజరగనున్నాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ తెలిపారు. ఈ నియా మకాలకు ఏదైనా డిగ్రీ,ఎమ్మెస్సీ ఆర్గా నిక్ కెమిస్ట్రీ, ఐటిఐ ఫిట్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివిన వారు అర్హులు. ఈ నియామక ప్రక్రియలో వార్షిక ఆదాయ జీతం రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు ఉంటుంది, కావున పట్టణ మరియు గ్రామీణ పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు ఈ ఆఫ్ క్యాంపస్ నియామకాల్లో పాల్గొని మీ బంగారు భవిష్యత్తుకు సువర్ణ అవకాశం కల్పించుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. ఈ కార్యక్రమంలోకళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇర్ఫా న్, నోడల్ ఆఫీసర్ రాఘవేంద్ర, తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో 14నుండి కార్తీక మాసోత్సవాలు

### – ప్రత్యేక ఏర్పాట్లు – 27న కార్తీక వేడుకలు


మహానంది దేవస్థాన కార్యాలయంలో మాట్లాడుతున్న ఈఓ, చైర్మన్‌లు

**మహానంది, మేజర్‌న్యూస్‌:** మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 14నుండి కార్తీక మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మ మహేశ్వర రెడ్డిలు తెలిపారు. బుధవారం దేవస్థాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారితోపాటు వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ కార్తీక మాసోత్సవాలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నవంబర్ 14 నుండి డిశెంబర్ 12వతేది వరకు కార్తీకమాసం ఉంటుందన్నారు. ఈ ఏడాది నాలుగు సోమవారాలు వచ్చాయన్నారు. నవంబర్ 20,28, డిశెంబర్ 4,11వతేదీలలో కార్తీక సోమవారాలు, 27వతేదీన కార్తీక పౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా సామూహిక రుద్రాభిషేకాలు కేదారేశ్వర స్వామి వ్రతాలను నోచుకునేందుకు 27వతేదీన కోటి దీపోత్సవం, జ్వాలా తోరణం వేడుకలను నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. డిశెంబర్ 11న మహాశివరాత్రిని పురస్కరించుకొని లక్ష బిల్వార్చన, 12వతేదీన లక్ష కుంకుమార్చణలతో పాటు శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందన్నారు. వీటితోపాటు ఆలయంలోని పుష్కరణీలలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు మూడు కోనేర్లను తెరచి వుంచుతున్నామన్నారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నదితీర్థం కలగలిసిన క్షేత్రం మహానంది క్షేత్రమని భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంఎస్ అన్సర్ భాష

**చాగలమరి ,మేజర్ న్యూస్ :** స్థానిక పాత బస్టాండ్ కాలనీలోని అజీమ్ బ్రిలియంట్ హై స్కూల్ నందు బుధవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ ఎంఎస్ అన్సర్ భాష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూతెలుగు ప్రజలందరూ ఒకే రాష్ట్రంగా ఉండాలనే బలమైన కోరికకు అనుగుణంగా 1956 నవంబర్ 1 వ తేదీన మొట్ట మొదటి సారిగా భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి మనమందరం నడుం బిగించాలని విద్యార్థులకు వివరించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం కేవలం గతానికి సంబంధించిన వేడుక మాత్రమే కాదు,ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజలందరి, మంచి భవిష్యత్తును రూపొందించే నిబద్ధత కావాలని ఆయన తెలిపారు. పొట్టి శ్రీరాములు గురించి మరియు మన రాష్ట్ర అవతరణ ప్రాముఖ్యతనువివరించారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలి.. టి.జి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలును అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలని ప్రజలకు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టి.జి భరత్ చెప్పారు. నగరంలోని 14వ వార్డు పరిధిలోని బుధవారపేటలో ఆయన బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను టిజి భరత్ ప్రజలకు చదివి వినిపించారు. ప్రజలకు మంచి సంక్షేమం అందించేందుకు చంద్రబాబు పథకాలను రూపొందించారని చెప్పారు. చంద్రబాబు సంతకం పెట్టి షూరిటీ ఇచ్చిన బాండ్ పేపర్లను ప్రజలకు అందిస్తున్నట్లు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని టీజీ భరత్ తెలిపారు. తనకు ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. తాను ఎమ్మెల్యే అయ్యాక బుధవార పేటలో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన చెప్పారు. ప్రజలకు మంచి చేసే నాయకుడిని ఎన్నుకోవాలని తాను కోరుతున్నట్లు టిజి భరత్ అన్నారు. కార్పొరేటర్ షేక్ జకీ యా అక్సరి, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, వార్డు ఇంఛార్జ్ అబ్బాస్, నాగరాజు, లడ్డు , వాజిద్, యాసిన్ పీరా, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లిగడ్డలను పరిశీలించిన మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి


పరిశీలిస్తున్న మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

**కర్నూలు టౌన్, మేజర్ న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉల్లిగడ్డలను మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ఉల్లిగడ్డలను మార్కెట్ యార్డుకు భారీగా తరలిస్తున్నారు. రైతులకు ఉల్లిగడ్డల ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రభుత్వం రైతులకు ఉల్లిగడ్డలకు గిట్టుబాటు ధర కల్పించి అండగా నిలుస్తుంది. గత నాలుగేళ్ల నుంచి ఉల్లి రైతులకు ఉల్లిగడ్డపై పెట్టిన పెట్టుబడి భారీగా వస్తుంది. బుధవారం ఉల్లిగడ్డలను మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి పరిశీలించి రైతులతో మాట్లాడారు. రాబోయే కాలంలో ఉల్లిగడ్డ ధరలు మంచి ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు సెక్రటరీ గోవిందు, అధికారులు పాల్గొన్నారు. బుధవారం క్వింటం రూ.4,856లు పలికింది. మొత్తం 16,779సంచుల ఉల్లిగడ్డలు వచ్చాయి. ఉల్లిగడ్డలు కనిష్ట ధర క్వింటం రూ.6,090లు కాగా, మధ్యస్త ధర రూ.3,311లు వచ్చింది.

సూర్య
గురువారం | 02 నవంబర్ 2023

## గ్రామాలాభివృద్ధికి కృషి

### పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పర్లా గ్రామంలో బుధవారం గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.అయినా గ్రామంలో పట్టించి అర్హులకు సంక్షేమ పథకాలు అందాయా?లేదా? అని ఆరా తీశారు.స్థానికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సచివాలయ నూతన భవనాలను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బోయ శారద, పర్లా సర్పంచ్ హనుమక్క, ఎంపీటీసీ అశోక్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు దండు లక్ష్మి కాంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లామహిళా కోఆర్డినేటర్ గాజుల శ్వేతా రెడ్డి, కల్లూర్ సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రమణారెడ్డి, సల్కాపురం సర్పంచ్ బోయ మద్దిలేటి, వైఎస్ఆర్సిపి నాయకులు పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, ఉలెందకొండ రమణారెడ్డి, కొంగనపాడు కేశవరెడ్డి, పుసులూరు రామకృష్ణారెడ్డి, తిరుపాలు, తిరుమలేష్ గౌడ్, సాయి, గ్రామ ప్రజలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారం

### – దళిత కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు



ప్రత్యేక ట్రాన్సఫార్మర్‌లను ఏర్పాటచేయించిన సర్పంచ్

**కోసిగి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఐరనగల్ గ్రామంలో దళిత కాలనీలో విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సర్పంచ్ రామాంజినేయులు తెలిపారు. విద్యుత్ సమస్య పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, మురళీరెడ్డికి సర్పంచ్ రామాంజినేయులు, కాలనీవాసులు తెలపడం జరిగిందన్నారు. అయితే వెంటనే దళిత కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం కొరకు ప్రత్యేక ట్రాన్సఫార్మర్‌లను స్థంబాలను ఏర్పాటుచేసి సమస్య పరిష్కరించినట్లు సర్పంచ్ తెలిపారు. అర్ధరాత్రి ఓవర్‌లోడ్ కరెంటు సమస్యతో ఇబ్బందులు పడుతుండడంతో ఆ సమస్య పరిష్కారంకు విద్యుత్ అధికారులు మరమ్మత్తులు చేయడం జరిగింది. దీనితో యస్‌సి కాలనీ ప్రజలు ఎమ్మెల్యే బాలనాగరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సంజీవరెడ్డి, వెంకటేష్, చిన్నవీరేష్ పాల్గొన్నారు.

## కరువు సహాయక చర్యలు చేపట్టి

## జిల్లా ప్రజలను ఆదుకోవాలి



మాట్లాడుతున్న రామచంద్రయ్య

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించడం పట్ల స్వాగతిస్తున్నామని, యుద్ధప్రాతిపాదికన కరువు సహాయక చర్యలు చేపట్టిజిల్లా జిల్లా ప్రజలను ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు అన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్యతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటన్నీ ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారన్నారు. దీంతో సీపీఐ ఆధ్వర్యంలో దశల వారీగా ఉద్యమాలు చేపట్టడంతో ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిందన్నారు. కరువు మండలాలను ప్రకటించడం కాదని కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు రసూల్, మునెప్ప, జగన్నాథం, రామక్రిష్ణారెడ్డి, మహేష్, శ్రీనివాసస్వామి పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

### ఎమ్మిగనూరులో వైపీఎల్ టోర్నమెంట్

### టేస్టీబౌల్ రెస్టారెంట్ ఆధ్వర్యంలో గ్రాండ్ ఫైనల్

### సినీ నిర్మాత అగ్రహారం నాగిరెడ్డి



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** గ్రామీణ, తాలుక స్థాయిల నుండి క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రతి ఏట ఎమ్మిగనూరు పట్టణంలో వై పీఎల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని సినీ నిర్మాత అగ్రహారం నాగిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మిగనూరు రివర్స్ కాలనీ మైదానంలో గత పది రోజులుగా జరుగుతున్న టోర్నమెంట్ బుధవారం ఫైనల్ కి చేరుకుంది.. ఫైనల్ మ్యాచ్ లో విజేతగా నిలిచిన బుల్స్ బుల్లెట్ కు 20,000 నగదు, టోర్నమెంట్ కప్పును అందించారు.. ఈ టోర్నమెంటులో రన్నర్ గా నిలిచిన ఎలెవెన్ కింగ్సటుకు పదివేల నగర్ తో పాటు సీలును బహుకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.ఎమ్మిగనూరు టేస్టీ బౌల్ రెస్టారెంట్ ఆధ్వర్యంలో వైపిఎల్ 4నందు పాల్గొన్న జట్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. ఆటను ఆస్వాదిస్తూ, క్రీడా స్ఫూర్తిని అందించారనిఆయన అభినందించారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమే అని ముందున్న టోర్నమెంట్ లలో మంచి ప్రతిభను కనపరచాలని ఆకాంక్షిస్తున్న అన్నారు. ఎమ్మిగనూరు నుండి మంచి ప్రతిభ కల క్రీడాకారులను వెలికి తియ్యడమే వైపిఎల్ లక్ష్యం అన్నారు. ముందుగా బ్యాటింగ్ చేసిన బుల్స్ బుల్లెట్ నిర్ణిత 10ఓవర్ లలో 133 రన్నులు 5 వికెట్లు నష్టబోయి చేసింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన ఎలెవేన్స్ జట్టు 10 ఓవర్లలో 7వికెట్లు నష్టపోయి 75పరుగులు చేసి ఓటమి చవిచూసింది. ఈకార్యక్రమంలో బజారెడ్డి, కాంతరెడ్డి, వీరారెడ్డి, విజయ్‌రెడ్డి సీనియర్ పాత్రకేయులు రామాంజినేయులు, శరత్, షబ్బీర్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే శిల్పా

- పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించిన శిల్పా
- ఆత్మహత్య చేసుకున్న నర్సు కుటుంబానికి ఆర్థిక సాయం



అగ్నిప్రమాద బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** విద్యుత్ షాట్‌సర్క్యూట్ వల్ల పశువుల పాకలకు నిప్పంటుకొని నష్టపోయిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. బుధవారం వైసిపి పార్టీ కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు శిల్పా నాయకులతో, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం ఆత్మహత్య చేసుకున్న వెంకటాపురం గ్రామానికి చెందిన నర్సు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మండల పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామంలో అగ్నిప్రమాదంలో పశువులను కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు శిల్పా గ్రామానికి చేరుకొని అగ్ని ప్రమాదజరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ భారీగా అగ్నిప్రమాదం జరిగిందని, పశువులు చనిపోవడం చాలా బాధకరమని అన్నారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తానని హామి ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమాభివృద్దే ధ్యేయమని, నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి సొంత నిధులతో ఆదుకుంటానని అన్నారు. అభివృద్ధి చేశానని, తనపై తప్పుడు ప్రచారాలు చేస్తునానరని, ప్రజలు నమ్మె స్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో ఆదరించి గెలిపించి నియోజకవర్గ ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీది విపరీత పైత్యం

### – జిల్లా పరిషత్ చైర్మన్ వై.పాపిరెడ్డి



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ఆరోగ్య పరంగా, మానవతా ధృక్పతంలో కోర్టు మధ్యంతర బెయిల్ మాత్రమే ఇచ్చిదని, దీనికే కేసు గెలిచినట్లు, న్యాయం గెలిచిందని బాణ సంచాపేల్చి సంబరాలు చేసుకోవడం సరికాదని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. ఇది టిడిపి విపరీత పైత్యం పరాకాష్ట అన్నారు. అనారోగ్యం దృష్టా కేవలం 4 వారాలు మాత్రమే కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిందని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి ఉంటుదన్నారు. రెగ్యులర్ బెయిల్ వచ్చినట్లు ఆ రోజు ఉదయం నుంచే టిడిపి నాయకులను మెబులైజ్ చేసుకుని రోడ్లపైకి వచ్చి తప్పదోవ పట్టిస్తుందన్నారు. కానీ ప్రజల నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. 14 సంత్సరాల సిఎం అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు స్కిల్ కేసులో ప్రజా ధనం దుర్వినియోగం చేయడం కాదా అని ప్రశ్నించారు. దీనిని టిడిపి శ్రేణులు కూడా గమనించాలని, సిగ్గు పడే విషయమన్నారు. ప్రజలు హర్షించరన్నారు.

## 3న దేవనకొండలో జగనన్నకు చెబుదాం–స్పందన

### – జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** దేవనకొండ మండల కేంద్రంలో ఈ నెల 3వతేదీన జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.సృజన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవనకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి సమస్యల వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

### రాక్షస పాలన...

## సైకో పాలనతో ప్రజలు బేజార్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో రాక్షస పాలన , సైకో పాలనతో ప్రజలు విసుగుచెందిపోయారని తెలుగుదేశం నాయకులు, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి ఆరోపించారు. బుధవారం పట్టణంలోని ఆంజనే యస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బెయిల్‌రావడంతో తెదేపా శ్రేణుల్లో ఆనందోత్సవాలు వచ్చాయని అన్నారు. ఏపీలో జగన్ సైకో పాలనతో విసుగు చెందారని ఆరోపించారు. హిట్లర్ పాలన కంటే దుర్మార్గమైన పాలన ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు. నిజం గెలిచింది..న్యాయం గెలిచిందన్నారు. ఏ తప్పు చేయకుండా అక్రమ కేసులు పెట్టి 53 రోజులు జైల్లో పెట్టడం దారుణం అన్నారు. నంద్యాలలో బాబును అన్యాయంగా అక్రమ కేసులు పెట్టారన్నారు. గవర్నర్ అనుమతులు లేకుండా జైల్లో పెట్టడం వైసీపీ వింతపోకడకు నిదర్శనం అన్నారు. బాబును జైల్లో పెట్టడంతో ఏ రోజు ఇంటి నుంచి బయటకు రాని భువనేశ్వరీ, బ్రాహ్మనిలు బయటకు వచ్చారన్నారు. ముందు తరాల బాగుకోసం 2020 విజన్‌ను ఎగతాళి చేసిన వైసీపీ ప్రభుత్వానికి విజన్ విశిష్టత తెలిసే విధంగా ఐటి కుటుంబాలు చూపించాయన్నారు. తెలంగాణా రాష్ట్రంలో గచ్చిబౌలిలో ఐటి ఉద్యోగాలు పొందిన వారు కుటుంబ సభ్యులతో కలిసి లక్షమంది నిర్వహించిన గర్జన వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ ఉద్యోగులు బాబు అక్రమ అరెస్టును ఖండించారన్నారు. ఆరోగ్యరీత్యా కంటికి, శరీరానికి ఇబ్బందులు ఉండడంతో హైకోర్టు బెయిల్ ఇచ్చిందన్నారు. వైసీపీ పాలనలో రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో కార్యకర్తలు వీరుల్లా తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి యుద్ధం చేయబోతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నిజమైన దీపావళి పండుగ వచ్చిందన్నారు. సింహం బయటపడిందని ఇక వైసీపీ ప్రభుత్వంపై దండయాత్ర మొదలైందన్నారు. ఈసమావేశంలో టీడీపీ కాపు సామాజిక నాయకుడు చింతల సుబ్బరాయుడు, రామకృష్ణ, పటాన్ జాకీర్, గౌరినాథ్, ఓబులేసు, నారాయణ, బాలస్వామి, మద్దిలేటి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న తెలుగుదేశం నాయకులు తులసిరెడ్డి తదితరులు

# ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు

- మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని
- 29వ వార్డులో రూ.40 లక్షలతో పైప్‌లైన్ నిర్మాణానికి భూమిపూజ
- టిడిపి హయాంలో తాగునీటి ఎద్దడి నివారణ శూన్యం



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగర పరిధిలో కుళాయి ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన నీరు అందించడమే తమ లక్ష్యమని నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం 29వ వార్డులో ఎస్ఎస్ఆర్ నగర్, (సంగాల సుదర్శన్ రెడ్డి నగర్), సొసైటీ కాలనీ, హనుమాన్ టెంపుల్ లైన్ ప్రాంతాల్లో రూ. 40 లక్షలతో పైప్ లైన్ నిర్మాణానికి మేయర్, ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి జిల్లాలో సీట్లు రాలేదనే కోపంతో జిల్లాతో పాటు కర్నూలుపై టిడిపి ప్రభుత్వం చాలా చిన్నచూపు చూసిందని విమర్శించారు. అశోక్ నగర్‌లో దశాబ్దాల క్రితం నిర్మించిన నీటి శుద్ధి కేంద్రం మీదే నగర ప్రజలు ఆధారపడ్డారని, నగర పరిధి విస్తరించినా, జనాభా పెరిగినా టిడిపి పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు కనీసం ఉన్న నీటి శుద్ధి కేంద్ర సామర్థ్యన్ని పెంచడం గానీ కొత్తగా ఒక్క ఎంఎల్‌డి శుద్ధి కేంద్రం నిర్మించడం గాని టిడిపి ప్రభుత్వంలో జరగలేదని దుయ్యబట్టారు. కేవలం వైయస్ జగన్ ఆశీస్సులతోనే రెండేళ్ల వ్యవధిలో 65 ఎంఎల్‌డిల సామర్థ్యాలు గల 2 నీటి శుద్ధి కేంద్రాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే మునుగాలపాడు 15 ఎంఎల్‌డిల ప్రాజెక్టు పూర్తవ్వగా, రూ. 130 కోట్ల వ్యయంతో జగన్నాథ గట్టు మీద 50 ఎంఎల్‌డిల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, కొత్తగా ఏర్పడిన కాలనీల్లో 21 వాటర్ ట్యాంకులు, డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, టెండర్ ప్రక్రియ పూర్తైతే త్వరలో వాటికి శంకుస్థాపన చేస్తామన్నారు. పరిధిలో తాగునీటి ఎద్దడి తగ్గించేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో కూడా తాగునీటి సమస్య ఏర్పడకుండా వైయస్ జగన్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేస్తుందన్నారు. నీళ్ళు లేకపోయినా నీటి కనెక్షన్ ఇచ్చిన చరిత్ర గత ప్రభుత్వానిదేనని ఎద్దేవా చేశారు. కనెక్షన్ పైన టిడిపి ప్రభుత్వం ఉచితమంటే కింద వారి నాయకులు అందినకాడికి సొమ్ము చేసుకున్నారని విమర్శించారు. చివరికి అవి రికార్డుల్లో లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగాల సుదర్శన్ రెడ్డి, కార్పొరేటర్లు దండు లక్ష్మి కాంత్ రెడ్డి, గాజుల శ్వేత రెడ్డి, నారయణ రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివశంకర్ రెడ్డి, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈ జనార్ధన్, ట్యాప్ ఇంస్పెక్టర్ వెంకటరాముడు, నాయకులు హనుమంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బాలచంద్ర రెడ్డి, రమణ రెడ్డి, శివారెడ్డి, భూపాల్ రెడ్డి, నాగ మద్దిలేటి, తిరుమలేష్ గౌడు పిడిభాష, అల్లం భాష, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

## మాజీ ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం తడకనపల్లే గ్రామం లో టీడీపీ అధిష్టానం ఆదేశాల మేరకు బుధవారం పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి బాబు షుృ్యరిటీ–భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా ఇంటింటికీ తిరిగి గ్రామం లో కరపత్రాలను ఇస్తు మినీ మేని ఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి కక్షపూరితంగా చంద్ర బాబు నాయుడు గారిని స్కిల్ డెవలెప్మెంట్ అనే దానిలో అక్రమంగా అరెస్ట్ చేయించారు. అని,నిన్న మధ్యంతర బెయిల్ మంజూరు తో బాబు జైలు నుండి విడుదల అయి వచ్చారు. అని, ఇలాంటి సైకో జగన్ ని వచ్చే ఎన్నికల్లో టీడీపీ కి ఓటు వేసి గద్దె దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, తడకనపల్లే సర్పంచ్ సహారా బీ, షఫి,చిన్న ఇదుర్ బాషా,కాంట్రాక్టర్ సుల్తాన,నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ, ఉలిందకొండ ఇవి రమణ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, బిసి సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్,కల్లూరు అర్బన్ నాయకులు రెడ్డి గారి తిరుమలేష్ రెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాల ఫలితమే



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే తొలిభాషా ప్రయుక్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావమని లయన్స్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం నగరంలోని నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లయన్స్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలని తెలుగు వారి కోసం ప్రాణత్యాగం చసిన అమరజీవి పొట్టిశ్రీరాములును నేటితరం యువత గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, నైస్‌స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నాని, ఆర్జీవీ, సంయుక్త మీనన్‌లతో జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్–2




లోగో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించేందుకు ఎల్లవేళలా కృషి చేసే ఛానెల్ జీ తెలుగు. నటీనటుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం లాగానే 2023 సంవత్సరానికి గాను ఇటీవలే టాలీవుడ్ ప్రముఖ తారలు, బుల్లితెర నటీనటుల మధ్య అంగరంగ వైభవంగా జీ తెలుగు కుటుంబ అవార్డుల ఉత్సవాన్ని నిర్వహించింది. మహిళల ప్రాధాన్యత ఇనుమడించేలా ప్రత్యేకమైన పింక్ కార్పెట్, జీ తెలుగు కుటుంబం అవార్డు ప్రధానోత్సవం పార్ట్–1 ప్రేక్షకులను అలరించింది. ఇక ఈ మెగా ఈవెంట్ పార్ట్–2ను ఈ ఆదివారం మీ ముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే ప్రదర్శనలు, హృదయాన్ని తాకే క్షణలు, మరపురాని అనుభవావలతో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్‌వర్మ గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ అయిన ప్రదీప్‌మాచిరాజు, రష్మీగౌతమ్ వ్యాఖ్యాతలు వ్యవహరించారు. ఇక ఈ సందర్భంగా సీరియల్స్, జీ తెలుగు కుటుంబంపై ఆర్జీవీ ప్రశంసలు కురిపించారు. నేచురల్ స్టార్ నానిఇన రాకతో కార్యక్రమం మరింత సరదాగా మారింది. ప్రముఖ యాంకర్ సుమ, రాజీవ్‌కనకాల తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఈ వేదికపైనే జరుపుకున్నారు. నవంబర్ 5న సాయంత్రం 6గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్–2లో నైట్ ఆఫ గ్లిట్జ్ అండ్ గ్లామర్‌ను సెలబ్రేట్ చేసుకుంది. అంగరంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ తారలు సంయుక్తమీనన్, సుహాస్, పాయల్‌రాజ్‌పుత్, తరుణ్‌భాస్కర్ పాల్గొన్నారు.

# తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



మాట్లాడుతున్న ఉమాపతి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఉమాపతి, టీడీపీ మండల కన్వీనర్ తిరుపాలనాయుడు, సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్, సీపీఎం మండల కార్యదర్శి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వారు వేర్వేరుగా విలేఖరులతో మాట్లాడారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం చాలా బాధకరమన్నారు. ఈ సంవత్సరం రైతులు సాగు చేసిన పంటలు వర్షాల కురువకపోవంతో పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాలకు పూనుకుంటామన్నారు.

# పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** మండలంలో వర్షంతో ఆధారపడే రైతులు వర్షాలు లేక పంటలు ఎండిపోయిన బెట్ట పంట పొలాలను బుధవారం పండుట్ల, పైబోగుల, ఎల్‌కె తాండ, గని తదితర గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో వర్షాధార పంటలైన పత్తి, మొక్కజొన్న, కంది మరియు కొర్ర పంటలను పరిశీలించారు. ఖరీఫ్ 2023వ సంవత్సరంలో దాదాపు గడివేముల మండలంలో 18 ,516 ఎకరాలలో వివిధ పంటలు ఈ క్రాప్ నమోదు చేశామని వ్యవసాయ అధికారులు తెలిపారు. సామాజిక తనిఖీ కొరకు రైతుభరోసా కేంద్రాల యందు జాబితాను ప్రదర్శించి ప్రస్తుత పంటల స్థితిగతులను పరిశీలించి నివారణ చర్యలు సూచించి ప్రభుత్వానికి నివేధిక పంపిస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన సదస్సు

**కర్నూల్‌లీగల్, మేజర్‌న్యూస్ :** ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు నేతృత్వంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వివిఎన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యాయ సేవాధికారి సంస్థ కార్యాలయంలో ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ పై అన్ని శాఖల అధికారులతో చట్టాలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు ఎం.వెంకట హరినాథ్ న్యాయ సేవ సదన్ నందు అన్ని శాఖల అధికారులకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కర్నూలులోని జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న ఈ శాశ్వత లోక్ అదాలత్ కు ప్రస్తుతం రిటైర్డ్ న్యాయమూర్తి ఎం.వెంకట హరినాథ్ చైర్మన్‌గా వ్యవహరిస్తునారు. ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగి వున్న వారందరికి ఎలాంటి కోర్ట్ ఖర్చులు లేకుండా సత్వర న్యాయం అందించే ఉద్దేశ్యం తో ఏర్పాటు చేయబడిన వ్యవస్థ పర్మనెంట్ లోక్ అదాలత్. ఇది రాష్ట్ర హై కోర్ట్ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడింది. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదు. ఈ వ్యవస్థ ద్వారా 10 ప్రజా ప్రయోజిత సేవ రంగాలకు సంబంధించిన సేవలలో లోపాల వలన కలుగు నష్టాలను విన్నవించి సంబంధించిన న్యాయం త్వరగా పొందవచ్చును.

**రవాణా సేవలు:** రోడ్డు, విమాన సేవలకు సంబందించి ప్రయాణికులు తరలింపు, సరుకుల రవాణా సేవలు. పోస్టల్, టెలిగ్రామ్, టెలిఫోన్ సేవలు. విద్యుత్, నీటి సరఫరా సేవలు ఏదేని సంస్థ ద్వారా అందించే సేవలు.

**మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీల సంబందించి:** మురుగు నీటి కాల్వల నిర్వహణ మరియు ప్రజా




పరిరక్షణ లాంటి సేవలు.

**ప్రజా ఆరోగ్యం, వైద్య చికిత్సా కేంద్రాలు:** ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ సేవలు.

**భీమా సౌకర్యం:** జీవిత భీమా, సాధారణ భీమాలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవిత భీమా, వాహన, పంటల, గృహ భీమా మొదలగు సేవలు. బ్యాంకింగ్, ఇతర ఆర్ధిక సంస్థల సేవలు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేవలు. విద్య, విద్యాసంస్థలు: ప్రభుత్వ, ప్రైవేటు విద్య సంస్థల సేవలు.

**స్థిరాస్తి వ్యాపారం (రియల్ ఎస్టేట్):** ప్లాట్స్ మరియు గృహ నిర్మాణ సేవలు.

పైన తెలుపబడిన రంగాలకు సంబంధించి ఎలాంటి సేవలలో లోపంగానీ, నష్టంగానీ, అన్యాయంగానీ జరిగితే తక్షణమే పర్మనెంట్ లోక్ అదాలత్, కర్నూలు వారికీ వినతిపత్రంతో పాటు, తగిన ఆధారాలు సమర్పించాలి. ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా అతి తక్కువ సమయంలో న్యాయం అందజేస్తారు. పూర్తి వివరాలకు కర్నూల్లోని జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయం (న్యాయ సేవ సదన్ యొక్క ఫస్ట్ ఫ్లోర్) వారిని సంప్రదించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్స్ , కర్నూల్ మున్సిపల్ అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ , ప్రభుత్వ ప్రధాన శాఖల ఉద్యోగులు, పర్మనెంట్ లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# అమరజీవి పొట్టి శ్రీరాములు అందరికీ ఆదర్శప్రాయులు

**రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్యుల ఘన నివాళి**



కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ, కర్నూలు జిల్లా శాఖ బుధవారం ఘనంగా నిర్వహించింది. స్థానిక కృష్ణా నగర్ లోని ఆ శాఖ జిల్లా కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా సంఘం అధ్యక్షులు నాగేళ్ల రాజగోపాల్ శెట్టి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాష ప్రయుక్త రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసి అమరజీవి అయినపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీరాములు చిత్రపటంతో కృష్ణా నగర్ లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత నిర్వహించిన కార్యక్రమంలో నాగేల్ల రాజగోపాల్ శెట్టి మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగంతో సాధ్యమైందని అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగువారికి ఇక రాష్ట్రం కోసం చేసిన ప్రాణత్యాగంతో అమరజీవిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని చెప్పారు. ఆదర్శ ప్రాయుడైన పొట్టి శ్రీరాములు జీవితం ప్రతి ఒక్కరికి మార్గ దర్శనం కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి పెరు మాళ్ళ వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, చిలుకూరి ప్రదీప్, నాగేంద్ర ప్రసాద్, వరద రమేష్, పుల్లూరి సాయి, అనిల్, లక్ష్మయ్య, కిషోర్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి త్యాగాలు ఎనలేనివి – జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్‌:** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు ఎనలేనివని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం సంజీవనగర్ కూడలిలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడిని స్మరించుకోవాలన్నారు. భారతదేశంలో తొలి బాషాప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ గుర్తింపు పొందిందంటే అమరజీవి త్యాగ ఫలితమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వెంకటరాముడు, ఏఆర్ ఏఎస్పీ చంద్రబాబు, నంద్యాల టౌన్ డీఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ రంగముణి, ఆర్ఐలు సుధాకర్, మంజునాథ్, శ్రీనివాసులు, ఆర్ఎస్ఐలు అల్లావుద్దీన్, దాదాపీర్, సోమశేఖర్, వీరన్న, హర్షవర్ధన్ రెడ్డి, నంద్యాల డీఆర్ఓ పుల్లయ్య, ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ శ్యామ్ సుంధర్‌లాల్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జిల్లా ఎస్పీ

# అహోబిలంలో ముగిసిన పవిత్రోత్సవాలు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో జరుగుతున్న పవిత్రోత్సవాలు బుధవారం రాత్రి ఘనంగా ముగిశాయి. జిపిఏ సంపత్, ఓ ఎస్ డి శివప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న పవిత్రోత్సవాల కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం ప్రతినిత్యం ఉత్సవమూర్తులైన శ్రీప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను పవిత్రాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అలాగే వేద మంత్రాల నడుమ హోమం నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నిర్వహించిన పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు దిగువ అహోబిలంలో వైభవంగా ముగిశాయి.



# క్రీడలు యువత జీవితాలను మారుస్తాయి..

**– 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం**



ఫెన్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** క్రీడల్లో రాణించిన యువత భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఎస్పీజీ హైస్కూల్ ఆవరణంలో 67వ ఏపీ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 ఫెన్సింగ్ చాంపియన్ షిప్ లీగ్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈపోటీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 400మంది ఫెన్సింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు. నంద్యాలలో రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ప్రాతినిథ్యం వహించి క్రీడలు జరగడం గర్వంగా ఉందన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని అందులో రాణించిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రధానంగా ఫెన్సింగ్ క్రీడల్లో నంద్యాల నుంచి జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిథ్యం వహించిన అనేక మంది క్రీడాకారులు ఉండడం సంతోషంగా ఉందన్నారు. క్రీడల్లో పాల్గొని ఓడితే జీవితమంతా కోల్పోవడం కాదని తిరిగి కష్టపడితే విజయం సాధించవచ్చన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి మాత్రమే కాదని క్రీడల్లో రాణించిన యువత భవిష్యత్తు కూడా మారుతుందన్నారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రానున్న రోజుల్లో ఆడదాం ఆంధ్ర అనే క్రీడా పోటీల సంబరాలను రాష్ట్రమంతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు 40రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనేక క్రీడాంశాలలో పోటీలు నిర్వహించి అత్యుత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలకు వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ ఛైర్మన్ పాంషావలి, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, విద్యాశాధికారి సుధాకర్‌రెడ్డి, ఎస్పీజీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జీవలత, అసదుల్లా హుశేన్, శివకుమార్ , లక్ష్మయ్య, కౌన్సిలర్ చంద్రశేఖర్, సాయిరాంరెడ్డి, కోచ్‌లు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివి

**- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**



నివాళులర్పిస్తున్న మాజీ రాజ్యసభ్యులు టీజీ. వెంకటేష్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివని, మర్చిపోకూడనివని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా టీజీ వెంకటేష్ ఈరోజు స్థానిక పూల బజార్ నందు ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతూ 53 రోజులపాటు పచ్చి మంచినీరు కూడా ముట్టుకోకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి, ఆత్మార్పణం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెలుగువారు మెజార్టీగా ఉన్నప్పటికీ తమిళుల పెత్తనం తెలుగువారిపై అధికంగా ఉండేదని, ఎన్నో అవమానాలు భరించాల్సి వచ్చేదని టీజీ వెంకటేష్ తెలిపారు. వీటిని భరించలేక తెలుగు వారికి ఒక గుర్తింపు, ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని టీజీ వెంకటేష్ కొనియాడారు. అటువంటి పొట్టి శ్రీరాములు ను గౌరవించడంలో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను ముందు తరాలకు తెలిపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగానే విస్మరిస్తున్నాయని ఆయన విమర్శించారు. తెలుగు వారంతా ఒక్కటే అన్న నినాదంతో పోరాడిన పొట్టి శ్రీరాములు విగ్రహం అన్నది తెలంగాణలో లేకుండా చేశారని టీజీ తెలిపారు. తెలుగువారి కోసం ఆత్మాపణ చేసిన పొట్టి శ్రీరాములు కు ఎవరైతే సరైన గౌరవం, మర్యాద ఇస్తారో వారికే ప్రజలు పట్టం కడతారని టీజీ వెంకటేష్ తెలిపారు. ఇప్పటికైనా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఉత్సవాన్ని, పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను రాబోయే తరాలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని టీజీ వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో శేషగిరి శెట్టి వాయుగండ్ల సుబ్బారావు విటల్ శెట్టి శ్రీనివాస్ పాల్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# లైట్ ఫర్ ఆక్వా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



బెలూన్ వదులుతున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** నవంబర్ 3, 4, 5వతేదీల్లో కర్నూలులో ప్రాన్స్ అండ్ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ అవగాహన కోసం ఏర్పాటు చేసిన లైట్ ఫర్ ఆక్వా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.సృజన గాలిలోకి బెలూన్ వదిలి ప్రారంభించారు. బుధవారం ఖానా ఖజానా వేదికగా ఫుడ్‌ఫెస్టివల్‌కు సంబంధించి గాలిలోకి బెలూన్ వదిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేపలు, రొయ్యలు వినియోగించడం పెంచడం, వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ ఎస్వీ విజయమనోహరి, ఆరు జిల్లాలకు సంబంధించిన మత్స్యశాఖ అధికారులు, స్థానిక మత్స్యశాఖ డీడీ శ్యామల పాల్గొన్నారు.

# చంద్రబాబు ఏ తప్పు చేయరు

**– తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ జాతీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయరు, చేయనివ్వరని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. నారా చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులో ఆయనకు బెయిల్ రావడం సంతోషకరమన్నారు. రాజమండ్రి నుంచి విజయవాడకు రావడానికి 3గంటల సమయం పడుతుందని, అయితే జైలు నుంచి విడుదలైన చంద్రబాబుకు పార్టీ క్యాడర్ భారీ ఎత్తున స్వాగతం పలికిందని, దీంతో ఆయనకు 13గంటల సమయం పట్టిందన్నారు. దీన్ని బట్టి చూస్తుంటనే ఆయనకు ఉన్న ప్రజాదరణ తెలిసిపోతుందన్నారు. చంద్రబాబునాయుడు ఎలాంటి స్కాంలు చేయరని, ఆయనకు చాలా ముందు చూపు ఉందన్నారు. చంద్రబాబునాయుడు ఒక విజన్ నాయకుడు అన్నారు.

# అర్లబండలో చిన్నారిపై పిచ్చికుక్క దాడి



హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్న చిన్నారి

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అర్లబండ గ్రామంలో పిచ్చికుక్క దాడికి ఇద్దరి చిన్నారులపై దాడిచేయడం జరిగింది. గత నాలుగు రోజుల నుండి అర్లబండ గ్రామంలో పిచ్చికుక్క హల్‌చల్ చేస్తూ ఇద్దరి చిన్నారులతోపాటు మజ్జిగ సిద్దప్ప, వెంకటేష్, కొరివి లింగయ్య, మాలక్ష్మివారిపై కూడా దాడి చేయడం జరిగింది. ఈ దాడులు మూడురోజుల నుండి హల్‌చల్ చేస్తున్నా.. పంచాయితీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. గాయాలకు గురైన చిన్నారులను కోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకురావడం జరిగింది.